ఘనంగా జాతీయ సైన్స్ డే

ప్రముఖ భౌతికశాస్త్ర పరిశోధకుడు, నోబెల్ గ్రహీత సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్నారు. దీంతో బ్రిటీష్ ప్రభుత్వం 1929లో నైట్‌హుడ్ బిరుదును అందజేసింది. సైన్స్‌కు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం ఆయనకు 1954లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించింది. దీనికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. ఈ సందర్భంగా బుధవారం నియోజకవర్గంలోని పాఠశాలల్లో వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను అతిథులు తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రామన్ ఎఫెక్ట్ అసామాన్యమైందని అన్నారు. కేవలం రూ.200 విలువ చేసే పరికరాలతో దృగ్విషయ నిరూపణ జరగడం అద్భుతమైందని ప్రపంచ శాస్త్రజ్ఞులే కొనియాడారని పేర్కొన్నారు. ఈ పరిశోధనను గుర్తించిన రాయల్ స్వీడిష్ అకాడమీ 1930లో నోబెల్ బహుమతి ప్రదానం చేసిందని గుర్తు చేశారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం


మూసాపేటలోని పంచశీల పాఠశాలలో జరిగిన సైన్స్ ఫెయిర్


కూకట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో..


భాష్యం పాఠశాలలో..


ఫతేనగర్‌లోని వశిష్ట స్కూల్‌లో..


నిజాంపేట రోడ్డులోని ఆవిష్కార్ పాఠశాలలో..





ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సైన్స్ డే వేడుకల్లో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత జగదీశ్వర్ గౌడ్



శ్రీచైతన్య స్కూల్‌లో సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించి నమూనాలను తిలకిస్తున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ


నమూనాలను తిలకిస్తున్న ఉపాధ్యాయురాలు


మూసాపేటలోని జీబీహెచ్‌ఎస్‌లో..

చిన్నారుల దాతృత్వం



సాక్షి,సిటీబ్యూరో: రేసీ కిడ్స్ పాఠశాల ఆధ్వర్యం లో బుధవారం వృద్ధులు, అనాథలకు చేయూ తనందించారు. రోడ్ నం-2లోని సాయిబాబా ఆలయ సమీపంలో సహృదయ వృద్ధ, అనాథా శ్రమానికి సుమారు రూ.50వేలతో ఎల్‌ఈడీ టీవీ,గ్రైండర్ అందజేశారు. 50మంది వృద్ధులు, చిన్నారులకు దుప్పట్లు, పండ్లు, బిస్కెట్‌లు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రేష్మ చౌదరి వెల్లంకి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




కూకట్‌పల్లి బీ-బ్లాక్ అధ్యక్షురాలిగా రేష్మ



మోతీనగర్: మహిళల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కూకట్‌పల్లి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. రాజీవ్ గాంధీనగర్‌కు చెందిన రేష్మను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ మహిళా అధ్యక్షురాలిగా నియమిస్తూ బుధవారం బండి రమేష్ నియామకపత్రాన్ని అందజేశారు.

బీఎస్పీకి సంజీవరావు రాజీనామా



కూకట్‌పల్లి: బహుజన సమాజ్ పార్టీ నుంచి కూకట్‌పల్లిలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన బి. సంజీవరావు ఆ పార్టీ సభ్యత్వానికి అనివార్య కారణాల వల్ల బుధవారం రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు తన రాజీనామా పత్రం పంపినట్లు తెలిపారు.

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు


జేఎన్‌టీయూలో జరిగిన సేవాలాల్ జయంతి వేడుకల్లో ఉద్యోగులు, విద్యార్థులు

బాలానగర్: సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలు జేఎన్‌టీయూలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. వెంకటేశ్వరరావు, డా. ఎంటీ నాయక్, డా. రాంజీ, డా. సైదా నాయక్, డా. బాలు నాయక్, డా. బలరాం నాయక్‌లతో పాటు పలువురు యూనివర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... సేవాలాల్ పూర్వకాలంలో సామాజిక సమతుల్యత పాటించారని అన్నారు. వారు ఆచరించి అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. కులం, మతం పాటించటం వల్ల అనేక ఇబ్బందులు వస్తాయని సమాజంలో అందరు ఒక్కటే అన్నారు. మాంసాహారానికి అందరూ దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా విలువలు కాపాడుతూ జీవించాలన్నారు. హింసను దూరం చేయటం వల్ల అందరు సుఖ సంతోషాలతో జీవించవచ్చన్నారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ ఉద్యోగులు పలు సంప్రదాయ దుస్తుల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలు వరంగల్, డోర్నకల్, మహబూబాబాద్, ఖమ్మం, నల్లగొండ, మిర్యాలగూడ, మెదక్, జహీరాబాద్, మహబూబ్ నగర్ నుంచి పలువురు పాల్గొన్నారని ఆర్గనైజర్ లింగ్య నాయక్ పేర్కొన్నారు.

ఇందిరా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం


ఇందిరాగాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆల్విన్‌కాలనీ: తెలంగాణ ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు పథకాలను అమలు చేసినందుకు కృతజ్ఞతగా బుధవారం జగద్గిరి గుట్ట సెంటర్‌లోని ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ నాగమణి, సీనియర్ నాయకులు బసంతరాజు, దుర్గారాణి, పరశురాములు, రమేష్, దుర్గారావు, వెంకటేష్, నాగుల మల్లేష్, కుమార్ యాదవ్, కిషన్ ఎన్‌ఎస్‌యుఐ నాయకలు దుర్గా, దుర్గా ప్రసాద్, భూషయ్య, ఆర్.లక్ష్మీ, అంజలి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


ఆల్విన్‌కాలనీ డివిజన్ ఫేజ్ 1లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ ఫేజ్-1లో ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో రాజస్థాని మిత్రమండలి వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం ఎంతో దోహదపడుతుందన్నారు. బాటసారులు, వాహనదారుల దాహాన్ని తీరుస్తుందన్నారు. వేసవి కాలంలో మరింత మంది ముందుకొచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్, కాశీనాథ్‌యాదవ్, చంద్రమోహన్ సాగర్, విద్యాసాగర్, సంపత్, యశ్వంత్, గిరిదారి లాల్, మనోహర్‌లాల్, రాంప్రసాద్, రామచంద్ర, రాజేష్, రామ్‌నివాస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పండ్ల దుకాణంలో పేలిన గ్యాస్ సిలిండర్లు

రూ.3లక్షల ఆస్తినష్టం

కుత్బుల్లాపూర్: పండ్ల దుకాణంలో గ్యాస్ సిలిండర్లు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో ఆస్తినష్టం వాటిల్లిన ఘటన పేటబషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుచిత్ర సమీపంలో హెచ్‌ఏఎల్ రాఘవేంద్ర కాలనీకి చెందిన సురేందర్ సుచిత్ర ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా పండ్ల దుకాణం నిర్వహిస్తున్నాడు. రోజుమాదిరిగానే మంగళవారం రాత్రి గంటలకు దుకాణం మూసేసి ఇంటికి వెళ్లాడు. కాగా రాత్రి 11గంటల సమయంలో దుకాణంలో ఉంచిన రెండు గ్యాస్ సిలిండర్లు ప్రమాదవశాత్తు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి దుకాణం మొత్తం కాలిబూడిదయ్యింది. మంటలతో చుట్టు పక్కల ఇళ్ల వాసుల పరుగులు తీశారు. సమాచారం అందుకున్న జీడిమెట్ల ఫైర్‌స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో రూ.3లక్షల విలువ చేసే ఆస్తినష్టం జరిగిందని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నాలాల అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


సమీక్ష సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కూకట్‌పల్లి: నాలాల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం రెవెన్యూ, వాటర్ వర్క్స్, జీహెచ్‌ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో ప్రధానంగా మైసమ్మ చెరువు, కాముని చెరువు అభివృద్ధి పనులపై చర్చించారు. వీటి గుండా వెళ్లే నాలాల పనులు ఎట్టి పరిస్థితుల్లో వర్షాకాలం సమయానికి పూర్తి కావాలని సూచించారు. అదే విధంగా అల్లాపూర్ డివిజన్ సఫ్దార్‌నగర్, రాజీవ్‌గాంధీ నగర్ నాలా అభివృద్ధి కోసం ఈ సమావేశంలో చర్చించి త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య ఏర్పడకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిహా బేగం, ఎంఆర్‌ఓ స్వామి, డీఈ ఆనంద్, ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల మనోభావాలు దెబ్బతీయొద్దు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని దయార్‌గూడ వాసులు పునర్నిర్మిస్తున్న చిత్తారమ్మ దేవాలయం పనులకు సంబంధించి ఐడీపీఎల్ సంస్థకు చెందిన వారు అభ్యంతరం తెలిపారు. దీంతో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. 100 సంవత్సరాల నుంచి ఇక్కడ ఈ ఆలయం ఉందని ఇది బఫర్ జోన్‌లోనే ఉందని పరిశీలించుకోవచ్చని తెలిపారు. పురాతన దేవాలయ అభివృద్ధి పనులను అడ్డుకొని ప్రజల మనోభావాలు దెబ్బతీయొద్దని వారికి సూచించారు. ఏమైనా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకురావాని కోరారు. ఈ కార్యక్రమంలో డా. బీఆర్. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


దయార్‌గూడలో చిత్తారమ్మ ఆలయం వద్ద ఐడీపీఎల్ సంస్థ వారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

పర్యావరణ పరిరక్షణ అవగాహన పత్రిక ఆవిష్కరణ

మోతీనగర్: లయన్స్ క్లబ్ భవనంలో గతంలో పని చేసిన 320 డి జిల్లా గవర్నర్‌లకు బుధవారం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ ఘట్టమనేని బాబురావు పాల్గొని పర్యావరణ పరిరక్షణ అవగాహన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం అవసరం అన్నారు. ఇవన్నీ ప్రకృతి మనకు ప్రసాదించిన వరమని వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు లయన్ అన్నెం కోటిరెడ్డి, క్లబ్ సభ్యులు పులిచిన్న ఓబుల్‌రెడ్డి, జీఆర్ సూర్యారాజ్, గంప రమేష్, రామకృష్ణారెడ్డి, డి.పెంటయ్య, కె. జనార్దన్‌రెడ్డి, గాంధని శ్రీనివాస్, ప్రోగ్రాం చైర్మన్ లయన్ మహమ్మద్ అన్వర్ షరీఫ్, రిజీయన్ చైర్మన్ పుల్లారెడ్డి, పాల్గొన్నారు.


పత్రికను ఆవిష్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు


పరిశోధనాధారిత బోధనా విధానం అవసరం


రాయదుర్గం: దేశంలోనే అత్యధిక సంఖ్యలో సాంకేతిక నిపుణులు ఉన్న నగరాల్లో హైదరాబాద్ ఒకటని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పరిశోధన ఆధారిత, ప్రగతిశీల బోధనా విధానం చాలా అవసరమన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటు చేసిన సఫారీ కిడ్ ప్రీ స్కూల్, డేకేర్ సెంటర్‌ను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. సఫారీ కిడ్ ఇండియా చైర్మన్ జితేంద్ర కర్సన్ మాట్లాడుతూ.. అత్యంత నాణ్యతతో కూడిన విద్యను అందించడం తమ స్కూల్ ప్రత్యేకత అని అన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ సెంటర్ ఫ్రాంచైజీ భాగస్వామి, టెక్ లీడర్ సాహితీ రెడ్డి పాల్గొన్నారు.

పట్టుదలతో చదవండి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): విద్యార్థులు పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని వెలిమెల ప్రభుత్వ మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ అన్నారు. బుధవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల ప్రభుత్వ మోడల్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి


నిజాంపేట రోడ్డులో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు


అడ్డగుట్టలోని పార్కును అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలిస్తున్న కార్పొరేటర్

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట రోడ్డులోని గ్రీస్ కోర్టు అపార్టుమెంట్ వద్ద తలెత్తిన డ్రైనేజీ సమస్యను అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రీస్ కోర్టు అపార్టుమెంట్ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పర్యటించామన్నారు. బకెట్ క్లీనింగ్ ద్వారా పేరుకుపోయిన పూడికను తొలగించాలన్నారు. అప్పుడే మురుగు సాఫీగా వెళ్తుందన్నారు. ఎక్కడ డ్రైనేజీ సమస్య ఏర్పడినా, నిత్యం డ్రైనేజీ పొంగే ప్రాంతాలను పరిశీలించి పాత డ్రైనేజీ లైన్లను కొత్త లైన్లను కలపాలని జలమండలి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, అపార్టుమెంట్ వాసులు చంద్రం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట్ట పార్కును సుందర వనంగా తీర్చిదిద్దుతాం

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్టలో పార్కు పరిసరాలను జీహెచ్‌ఎంసీ, హార్టికల్చర్ అధికారులతో బుధవారం హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడ్డగుట్ట కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలోని పార్కుని పరిశీలించామన్నారు. పార్కులో మంచి వసతులు కల్పించి అత్యుత్తమ సౌకర్యాలతో, ప్రజలకు ఆహ్లాదం పంచేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా పార్కుకి వచ్చేలా చక్కని వాతావరణం కల్పిస్తామన్నారు. పిల్లలు ఆడుకునేందుకు అనువుగా ఆట వస్తువులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వృద్ధులకు, ప్రజలకు వాకింగ్ చేసుకునే విధంగా అన్ని వసతులు కల్పిస్తామన్నారు. పార్కును అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో అన్ని రకాల వసతులు కల్పిస్తామని అన్నారు. మరింత నందనవనంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, హార్టికల్చర్ దాసు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ ఫస్టియర్ పరీక్ష

నేడు సెకండియర్ మొదటి పరీక్ష


హాల్ టికెట్ నంబర్ చూసుకుంటున్న విద్యార్థినులు


కూకట్‌పల్లి ప్రభుత్వ కళాశాల వద్ద వేచివున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు

మూసాపేట: కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. విద్యార్థులను గంట ముందే పరీక్ష కేంద్రాలకు అనుమతించారు. కూకట్‌పల్లి వై జంక్షన్ నుంచి కూకట్‌పల్లి వరకు భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఉదయం 7.30గంటల నుంచే ట్రాఫిక్ ఉండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గురువారం ద్వితీయ సంవత్సరం కావటంతో విద్యార్థులు ముందుగానే కళాశాలకు చేరుకోవాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను కళాశాల వద్ద దింపిన తరువాత వెంటనే వెళ్లిపోవాలని, వారు రోడ్డుపై వాహనాలను నిలపటంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు.